

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 338 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 04, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్

# చేవెళ్ల వద్ద..
# ఘోర రోడ్డు ప్రమాదం

## ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్

## ప్రమాదంలో 20మంది మృతి

## పులువురికి తీవ్ర గాయాలు

## క్షతగ్రాతలు ఆస్పత్రికి తరలింపు

## మృతుల సంఖ్య పెరిగే అవకాశం



**రంగారెడ్డి,నవంబర్3(జై భీమ్ న్యూస్):**

రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు

(మిగతా 2వ పేజీలో..)

# ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

### తక్షణ సహాయక చర్యలకు ఆదేశం



**రంగారెడ్డి,నవంబర్3(జై భీమ్ న్యూస్) :**

చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

## అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది

## స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి

## అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

3





# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బిసి పడావు

## పదేళ్లలో పనులు చేయలేకపోయిన కెసిఆర్

## కమిషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ

## ఇప్పుడేమో హరీష్ రావు అవాకులుచవాకులు

## ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం

## టన్నెల్ నిర్మాణపనులపై సిఎం రేవంత్ పరిశీలన

2

# రాష్ట్రపతి, ప్రధాని మోడీ సంతాపం

### మృతుల కుటుంబాలకు 2లక్షల సాయం ప్రకటన

2

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# కార్తీక సోమవారంతో పంచారామాల్లో భక్తుల రద్దీ

**విజయవాడ,నవంబర్3(జై భీమ్ న్యూస్):**

కార్తిక సోమవారం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునుంచే ఆలయాలకు భక్తులు బారులు తీరారు. పంచారామాలకు భారీగా భక్తులు తరలివచ్చారు. విజయవాడ దుర్గా ఘాట్ వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో ప్రమిదలు వెలిగించి, అభిషేకాలు నిర్వహించారు. దీంతో అంతటా ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఖమ్మం జిల్లా కూసుమంచిలో ఆలయాలకు పోటెత్తారు. తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో.. పంచారామాల్లో భక్తులు భారీగా తరలివచ్చారు. అలంపూర్ ఆలయాల్లో..జోగులాంబ ఆలయంలో భక్తులు శివుడి అభిషేకంలో పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి, కామారెడ్డి జిల్లా బీర్కూర్, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో.ఏలూరు జిల్లా పోలవరం మండలం పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలో ఉన్న భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయంలో.. బాపట్ల జిల్లా చినగంజాంలో..పల్నాడు జిల్లాలో అమరేశ్వర ఆలయానికి భారీగా తరలి వచ్చిన పంచారామాల భక్తులు అభిషేకాలు నిర్వహించారు. యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు పూజలు చేసారు. శ్రీశైలం, మహానంది వంటి పుణ్యక్షేత్రాల్లోనూ భక్తుల తాకిడి పెరిగింది.

# బస్సు ప్రమాదం నుంచి బయపడ్డ యువకుడు

**రంగారెడ్డి,నవంబరు3 (జై భీమ్ న్యూస్):**

చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో సోమవారం జరిగిన బస్సు ప్రమాదంలో తాండూరు మండలం గౌతపూర్‌కు చెందిన బాలప్పొల్ల వినయ్ కుమార్(30) అనే యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వినయ్‌కుమార్ హైదరాబాద్ సన్ సిటీలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం సెలవుదినం కావడంతో ఇంటికి వెళ్లాడు. సోమవారం విధులకు హాజరయ్యేందుకు ఆర్టీసీ బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరాడు. డ్రైవర్ వెనుక భాగంలోని ఆరో సీట్లో కూర్చున్నాడు. క్షణాల వ్యవధిలో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన ఆయన.. అప్రమత్తమై కిటికీలోంచి బయటకు దిగినట్లు చెప్పారు. తన ముందు సీట్లో కూర్చున్న ముగ్గురు అక్కాచెల్లెళ్లు, పక్కన కూర్చున్న మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు వివరించాడు. యువకుడు ప్రాణాలతో బయటపడటంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.

# చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

**అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది**
**స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి**
**అధికారులతో సమీక్షించిన మత్రి పొన్నం**



**హైదరాబాద్,నవంబరు3 (జై భీమ్ న్యూస్):**

చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, దస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# రాష్ట్రపతి, ప్రధాని మోడీ సంతాపం

**మృతుల కుటంబాలకు 2లక్షల సాయం ప్రకటన**

**న్యూఢిల్లీ,నవంబరు3 (జై భీమ్ న్యూస్):**

తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి..

తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బిసి పడావు







**పదేళ్లలో పనులు చేయలేకపోయిన కెసిఆర్**
**కమిషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ**
**ఇప్పడేమో హరీష్ రావు అవాకులుచవాకులు**
**ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం**
**టన్నెల్ నిర్మాణపనులపై సిఎం రేవంత్ పరిశీలన**

**నాగర్‌కర్నూల్,నవంబర్3 (జై భీమ్ న్యూస్):**

రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్-ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు.ఎస్-ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిప్లలెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమిషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమిషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్-ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు టన్నెల్ బోర్ మిషన్‌ని ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలను కుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్-ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ.2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4600 కోట్ల మేర ఖర్చవుతోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ.1.86 లక్షల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ.1.5 లక్షల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్‌రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు. తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు

రంగారెడ్డి,నవంబరు3 (జై భీమ్ న్యూస్): చేవెళ్ల సమీపంలో 19 మందిని కబళించిన రోడ్డు ప్రమాదం..పలు కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. ఇద్దరు చిన్నారులకు తల్లిద్రండులను దూరం చేసి అనాథలుగా మార్చింది. ఈ ప్రమాదంలో వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్‌కు చెందిన భార్యాభర్తలు బండప్ప, లక్ష్మి మృతి చెందారు. దీంతో వారి కుమార్తెలు భవాని, శివలీల ఒంటరిగా మిగిలిపోయారు. తల్లిదండ్రుల మృతితో చిన్నారులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ప్రమాదంలో ఓ బాలుడి తల్లి చనిపోగా తండ్రికి గాయాలయ్యాయి. బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. గచ్చిబౌలిలో చదువుకుంటున్న ఓ యువతి ప్రమాదంలో చనిపోవడంతో వారి కుటుంబసభ్యులు బోరున విలపించారు. ఆదివారం సెలవు కావడంతో ఇంటికి వచ్చిందని.. తిరిగి వెళ్లేటప్పుడు ఈ ప్రమాదం జరిగిందని కన్నీరుమున్నీరయ్యారు.

# నడుములోతు కంకరలో కూరుకుపోయిన టీచర్

**హుటాహుటిన నిమ్స్‌కు తరలింపు**

**రంగారెడ్డి,నవంబరు3 (జై భీమ్ న్యూస్):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. కంకర లోడు ఒక్కసారిగా బస్సుపై పడిపోవడంతో పలువురు మృతిచెందారు. మరికొందరు కంకర కింద కూరుకుపోయి తీవ్రగాయాలతో నరకయాతన అనుభవించారు. తోల్కట్టలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మ్యాథ్స్ కాంట్రాక్ట్ టీచర్‌గా పనిచేస్తున్న జయసుధతో పాటు మరికొందరు నడుములోతు కంకరలో ఇరుక్కుని బయటకు రాలేకపోయారు. కేరెల్లి గ్రామానికి చెందిన జయసుధ వికారాబాద్‌లో బస్సు ఎక్కారు. ఆమెతో పాటు మరో నలుగురు ఉపాధ్యాయులూ అదే బస్సులో రావాల్సింది. వారు బయల్దేరడం ఆలస్యం కావడంతో వేరే బస్సులో వచ్చి ప్రమాదం నుంచి బయటపడ్డారు. జయసుధకు కాళ్లు వాచిపోవడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌కు తరలించారు.

# వరద బాధితులను ఆదుకుంటాం : జిల్లా కలెక్టర్

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఐ.ఏ.ఎస్ వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల సహాయార్థం టీఎన్జీవో, టీజీవో, ట్రేస్స,జిల్లా అధికారుల వెల్ఫేర్ సంఘం, పంచాయతీ రాజ్, భగీరథ మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్,ఐటిఐ తదితర సంఘాల సహకారంతో 500 నిత్యవసర సరుకుల కిట్స్ మరియు బెడ్ షీట్స్ పంపిణీ చేయుట కొరకు ఏర్పాటుచేసిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికి కావలసిన నిత్యవసర సరుకులు మరియు బెడ్ షీట్స్ అందజేయడం,అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులు సామాజిక బాధ్యతగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు ముందుకు వచ్చేలా చేసిన టీఎన్జీవో, టీజీవో, ట్రేస్సా, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, తదితర సంఘాల నేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ కలెక్టర్ టీఎన్జీవో, టీజీవో నేతలను పిలిచి మన వంతుగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు సహాయం అందించాలని కోరడం తో వెంటనే ఉద్యోగులు మనస్పూర్తిగా ముందుకు వచ్చారని పేర్కొన్నారు. సందర్భంగా కలెక్టర్ ఇంత చక్కటి కార్యక్రమంలో ఉద్యోగులను భాగస్వామ్యం చేయడం హర్షనీయమని వారికి ఉద్యోగ సంఘాల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీవో అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస కుమార్, సహకార శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్రావు, డి. ఆర్.డి.ఓ.పి.డి మేన శ్రీనివాస్, ట్రేస్సా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట ఎమ్మార్వో బావూసింగ్,ఆసనాల శ్రీనివాస్ ,జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు డాక్టర్ ప్రవీణ్, బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికిల రాజేష్, పోలురాజు, దాస్య నాయక్, రాజ్యలక్ష్మి , ఎం.పి.డి.ఓ ల సంఘం కూ%శీ%దురు. శ్రీనివాస్ రెడ్డి,ఎం.పి.ఓ ల సంఘం రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రవీందర్ కుంబంకు డాక్టరేట్

**జై భీమ్ న్యూస్ ( కే.యూ క్యాంపస్)**



కాకతీయ విశ్వవిద్యాలయ హ్యూమన్ రిసోర్స్ మానేజ్మెంట్ విభాగ పరిశోధకుడు రవీందర్ కుంబం కు, విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్.కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ రవీందర్ కుంబం "బ్రాండ్ బిల్డింగ్ అఫ్ ఆర్గనైజేషన్ విత్ కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (బ్రాండ్ బిల్డింగ్ అఫ్ ఆర్గన్సైషన్ విత్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ )" అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎం. విద్యాసాగర్ రెడ్డి పర్యవేక్షణలో పూర్తీ చేసారు, డాక్టర్ రవీందర్ కుంబం మధ్యప్రదేశ్ లోని, ఇండోర్ లోని, ఖర్గాని లోని ఎన్.టి.పి.సి ప్లాంట్ లో పని చేస్తున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రవీందర్ కుంబం అబినందించారు.

## కే.యూ లైబ్రరీకీ జర్నల్స్ బహుకరణ



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ గ్రంథాలయానికి రూ.7వేల విలువ గల జర్నల్స్ బహుకరణ – హనుమకొండ: కాకతీయ ప్రభుత్వ కళాశాల, హన్మకొండ ఆంగ్ల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పాలకుర్తి.దినకర్ రూ.7,000 విలువ గల ఏడుట్రాక్స్ అనే జర్నల్స్ ను సోమవారం ఉదయం విశ్వవిద్యాలయ లైబ్రరీ మెంబర్ ఇంచార్జ్ డాక్టర్.రాధికా రాణి కి అందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్, అడిషనల్ కంట్రోలర్ లయన్ డాక్టర్ మండువ. నరసింహారావు, విశ్వవిద్యాలయ విశ్రాంత లైబ్రరీ అసిస్టెంట్ లయన్ మోతుకూరి మనోహర్రావు, లైబ్రరీ అసిస్టెంట్ ఐసాక్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఉన్నత విద్యారంగంలో పరిశోధనలకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఉపయోగపడే రూపాయలు 7000 విలువగల ఏడుట్రాక్స్ జర్నల్స్ ను లైబ్రరీకి అందించిన డాక్టర్ దినకర్ ను డాక్టర్.రాధికా రాణి, పలువురు అభినందించారు. గతంలో డాక్టర్ దినకర్ తను పనిచేసిన కోరుట్ల, హుజురాబాద్ డిగ్రీ కళాశాల లకు చెరో పది వేల రూపాయల పుస్తకాలు, ఇప్పుడు పనిచేస్తున్న కాకతీయ ప్రభుత్వ కళాశాలకు కూడా పది వేల రూపాయల విలువ గల పుస్తకాలను గతంలో అందచేశారు.

### ఎంజీఎం సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. హరీష్ చంద్రా రెడ్డి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు

**వరంగల్, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కి కొత్త సూపరింటెండెంట్‌గా నియమితులైన డా. పి. హరీష్ చంద్రా రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ డా. సత్య శారదను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు అందించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డా. హరీష్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ, ఎంజీఎం ఆసుపత్రి రాష్ట్రంలోనే అత్యంత ప్రాధాన్యం కలిగిన ప్రభుత్వ వైద్యసంస్థల్లో ఒకటని, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి సమష్టిగా కృషి చేస్తానని తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది, నర్సులు, పరిపాలనా సిబ్బందితో సమన్వయం సాధించి రోగుల సంతృప్తి సాధించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, ఎంజీఎం హాస్పిటల్‌లో సర్వసాధారణ ప్రజలకు అందించే వైద్యసేవల స్థాయిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, రోగుల భద్రత, ఔషధాల సరఫరా, అత్యవసర సేవలు, మాతా%-%శిశు విభాగాలు తదితర విభాగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్పిటల్ అభివృద్ధికి జిల్లా పరిపాలన నుండి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది హాజరయ్యారు.

## కే.యూ లైబ్రరీకీ జర్నల్స్ బహుకరణ



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ గ్రంథాలయానికి రూ.7 వేల విలువ గల జర్నల్స్ బహుకరణ – హనుమకొండ: కాకతీయ ప్రభుత్వ కళాశాల, హన్మకొండ ఆంగ్ల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పాలకుర్తి.దినకర్ రూ.7,000 విలువ గల ఏడుట్రాక్స్ అనే జర్నల్స్ ను సోమవారం ఉదయం విశ్వవిద్యాలయ లైబ్రరీ మెంబర్ ఇంచార్జ్ డాక్టర్.రాధికా రాణి కి అందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్, అడిషనల్ కంట్రోలర్ లయన్ డాక్టర్ మండువ. నరసింహారావు, విశ్వవిద్యాలయ విశ్రాంత లైబ్రరీ అసిస్టెంట్ లయన్ మోతుకూరి మనోహర్రావు, లైబ్రరీ అసిస్టెంట్ ఐసాక్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఉన్నత విద్యారంగంలో పరిశోధనలకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఉపయోగపడే రూపాయలు 7000 విలువగల ఏడుట్రాక్స్ జర్నల్స్ ను లైబ్రరీకి అందించిన డాక్టర్ దినకర్ ను డాక్టర్.రాధికా రాణి, పలువురు అభినందించారు. గతంలో డాక్టర్ దినకర్ తను పనిచేసిన కోరుట్ల, హుజురాబాద్ డిగ్రీ కళాశాల లకు చెరో పది వేల రూపాయల పుస్తకాలు, ఇప్పుడు పనిచేస్తున్న కాకతీయ ప్రభుత్వ కళాశాలకు కూడా పది వేల రూపాయల విలువ గల పుస్తకాలను ,గతంలో అందచేశారు.

## మామిడి తోటలో యువకుడి మృతదేహం కలకలం

**జనగామ జిల్లా, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)**

జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో జరిగిన దారుణ హత్య స్థానికులను షాక్‌కు గురిచేసింది. గ్రామానికి చెందిన ముత్యాల సురేష్ (30) మామిడి తోటలో మృతదేహంగా గుర్తించబడ్డాడు. సురేష్‌కు రెండు నెలల పసిబిడ్డ ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామస్తుల సమాచారం ప్రకారం, గతంలో భూమి వివాదం కారణంగా సురేష్‌కు కొందరితో గొడవలు జరిగినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న చిల్పూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా వెలుగులోకి రాలేదు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర ఆందోళన నెలకొంది.



## పూలే విగ్రహ స్థలం కబ్జా ప్రయత్నం.. మహాత్మా మన్నించు!

గత రెండు సార్లు జరిగిన విగ్రహ కూల్చివేతలు కూడా కబ్జా కోసమేనా?







**వరంగల్, నవంబర్ 3(జై భీమ్ న్యూస్)**

ఉర్సు దర్గా ప్రాంతంలో మహాత్మ జ్యోతిబా పూలే దంపతుల కాంస్య విగ్రహాల నిర్మాణం జరగాల్సిన స్థలం వివాదాస్పదంగా మారింది. విగ్రహ నిర్మాణం కోసం సిమెంట్ బ్లాకులు, అవసరమైన సామాగ్రి ఇప్పటికే సిద్ధంగా ఉండగా, రాత్రికి రాత్రే ఓ వర్గానికి చెందిన వ్యక్తి అదే స్థలంలో డబ్బా కొట్టు ఏర్పాటు చేయడం సంచలనంగా మారింది. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన విగ్రహం కూలగొట్టిన ఘటన గుర్తుండే ఉంది. అదే స్థానంలో కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయడానికి మాజీ ఎమ్మెల్యే ముందుకు వచ్చారు. అయితే తాజాగా చోటుచేసుకున్న ఈ పరిణామం విగ్రహ నిర్మాణానికి పెద్ద ఆటంకంగా మారే అవకాశం ఉంది. ఈ ఘటనపై స్థానిక బీసీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "సామాజికవాద పితామహుడు జ్యోతిబా పూలే జ్ఞాపకార్థంగా నిర్మించబోయే స్థలాన్ని కబ్జా చేయడం సిగ్గుచేటు చర్య"గా పేర్కొన్నాయి. విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశాయి. మున్సిపల్ అధికారులు, మిల్స్ కాలనీ పోలీసులు ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. స్థలం కబ్జా ప్రయత్నం మధ్య పూలే విగ్రహ నిర్మాణం కొనసాగుతుందా లేదా అన్న ప్రశ్న ప్రస్తుతం ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో రెండు సార్లు జరిగిన విగ్రహ కూల్చివేతలతో పోలిస్తే, ఈసారి శాశ్వత కాంస్య విగ్రహ నిర్మాణం అడ్డుకోవడానికి కుట్ర జరుగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు విచారణ ప్రారంభించినట్లు సమాచారం.

## దేవాలయాల మాస్టర్ ప్లాన్ పై రివ్యూ మీటింగ్





**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

జగిత్యాల జిల్లాకు చెందిన ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, నల్గొండ జిల్లా చెర్వుగట్టు శ్రీ పర్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ మాస్టర్ ప్లాన్ పై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం ఈరోజు(సోమవారం) నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నకిరేకల్ ఎం.ఎల్.ఏ వేముల వీరేశం, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు. ఈ రెండు దేవాలయాల సమగ్ర అభివృద్ధిపై మంత్రి సురేఖ ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చించారు.

## చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై సీ.ఎస్ రామకృష్ణారావు టెలికాన్ఫరెన్స్

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మీర్జాగూడ ప్రాంతంలో నేడు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రమాదంలో గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మెరుగైన వైద్య సాయం కోసం బాధితులను హైదరాబాద్‌కు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచి బాధితులను వెంటనే ఆదుకోవాలని సీ.ఎస్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ , ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి టీ.జీ.ఆర్.టీ. సి , రవాణా శాఖ అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## నవీన్ యాదవ్ ని గెలిపించాలని ఇంటింటి ప్రచారం





జై భీమ్ న్యూస్ (జూబ్లీహిల్స్./ హైదరాబాద్)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా వరుసగా 4వరోజు, కాంగ్రెస్ లోకి ఈరోజు రహమత్ నగర్ డివిజన్ లోని ఎస్.పి.ఆర్. హిల్స్ నుంచి జెండాకట్ట, కార్మికనగర్, వినాయకనగర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్ధి నవీన్ యాదవ్ ని గెలిపించాలని ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.పి.ఆర్. హిల్స్ లో బీఆర్ఎస్ నుంచి 200 మందికి పైగా యువకులు, కార్మికనగర్‌లో ఆటో యూనియన్ అధ్యక్షుడు సతీష్ గారి ఆధ్వర్యంలో 200 మంది ఆటో డ్రైవర్లు, బ్రహ్మశంకర్ నగర్‌లో బిజేపీకి చెందిన మహిళలు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అవినీతి సొమ్ము ఏరులై పారుతుంది. అవినీతి, అక్రమ సొమ్ముతో 500 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి అధికారంలోకి రావాలని బీఆర్ఎస్ నేతలు పగటి కలలు కంటున్నారు అని అన్నారు.ఇది పేదోడి ప్రజా ప్రభుత్వం. ఈ మూడేండ్లతో పాటు మరో ఐదేళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. గత పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తారో చెప్పాలి అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి నవీన్ యాదవ్ గారిని మంచి మెజార్టీతో గెలిపించడానికి జూబ్లీహిల్స్ ప్రజలు సిద్దంగా ఉన్నారు అని మంత్రి అన్నారు.

## పలు కాలనీలల్లో నీట మునిగిన నేపథ్యంలో చేస్తున్న సర్వే ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా





జై భీమ్ న్యూస్ (వరంగల్)

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ మండలంలోని రామన్నపేట, ఖిలా వరంగల్ పరిధిలోని మల్లు స్వరాజ్యం కాలనీలు నీటమునిగిన నేపథ్యంలో, కాలనీలలో చేస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు.కలెక్టర్ వరదల వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం ద్వారా అందించేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. నీట మునిగిన గృహాలు, ఆస్తి నష్టం వివరాలను ఏన్యూమరేటర్లు నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. నష్టపరిహారం ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు.దెబ్బతిన్న రహదారులు, కాలువలు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, తక్షణ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, రెవెన్యూ అధికారులు, ఎన్యుమరేటర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నవీన్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధిలో కీలక మలుపు





**పదేళ్లలో జరగని అభివృద్ధి రెండేళ్లలో చేసి చూపిస్తున్నాం.**
**కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం.**
**బిఆర్ఎస్,బీజేపీ పార్టీలు రెండు తెలంగాణ అభివృద్ధి నిరోధకులు**
**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బోరబండ డివిజన్ బంజారా నగర్, స్వరాజ్ నగర్ ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

జై భీమ్ న్యూస్ (జూబ్లీహిల్స్, హైదరాబాద్)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ బంజార నగర్,స్వరాజ్ నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు. ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెట్టిందని తెలిపారు. నవీన్ గెలుపుతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊపు వస్తుందని ఆయన పేర్కొన్నారు.పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండేళ్లలో చేసి చూపుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోంది అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులుగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రజల మద్దతుతో జూబ్లీహిల్స్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు ,మాజీ కార్పొరేటర్ బోడ. డిన్నా, వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు పరమేష్ నాయకులు సందీప్,కాలేబ్,జగ్జీవన్,సమీర్,సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం తక్షణమే కొలిచేలా, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలి





జై భీమ్ న్యూస్ (వరంగల్) :

ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు, సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల ధాన్యం తక్షణమే కొలిచేలా, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ సదుపాయం, బరువులు కొలిచే యంత్రాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని చెప్పారు. రైతులు ధాన్యం విక్రయానికి వచ్చే సమయంలో తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కొండూరు,ఉకల్ గ్రామాల్లో నష్టం వాటిల్లిన వరి పంటలను పరిశీలించిన కలెక్టర్ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రాయపర్తి మండలంలోని కొండూరు, ఉకల్ గ్రామాల్లో రైతుల వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల కారణంగాపంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకొంటుందని తెలిపారు. పంట నష్టంపై నిజమైన అంచనాలు వేయడానికి వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రైతులకు సాయం అందించే దిశగా పంటనష్టం వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే నష్టపరిహారం తప్పక అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కొండూరు దుర్గా దేవాలయం వద్ద గల కాజ్వే, ఉకల్ ఊర చెరువు కాజ్వే లను పరిశీలించారు. ప్రతి మండలంలో చెరువులలో నీటి సామర్ధ్యం, నీటి ఇన్ అవుట్ ఫ్లో ఆధారంగా ప్రజల రాకపోకలకు కాజ్వే ల వద్ద అంతరాయం కలుగకుండా కాజ్ వే, బ్రిడ్జిల ఏర్పాటుకు ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం తో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద ఎఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డ.ఆర్డీ.ఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి వీరభద్రం, ఇరిగేషన్ ఏఈ బాలదాసు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# తల్లితండ్రుల సమావేశంలో విద్యార్థుల ప్రగతి పట్ల కట్టుబాటు - డీఈఓ వెంకట్ రెడ్డి





**వంగర తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో తల్లితండ్రుల సమావేశం**

వంగర, నవంబర్ 3(జై భీమ్ న్యూస్)

తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, వంగరలో జరిగిన తల్లితండ్రుల సమావేశంలో జిల్లా విద్యాధికారి శ్రీ వెంకట్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. నాణ్యమైన విద్య అందించేందుకు నిపుణులైన ఉపాధ్యాయులను నియమించిందని వివరించారు. విద్యార్థుల శారీరక పెరుగుదల కోసం పోషకాహారాన్ని అందిస్తున్నామన్నారు. ఇంతమంచి పాఠశాలలో చదవడం విద్యార్థుల అదృష్టం. స్పష్టమైన లక్ష్యం ఏర్పరచుకొని ప్రణాళికాబద్ధంగా చదవాలి అని ఆయన సూచించారు. మంచి చెడు లను తార్కికంగా విచారించి, తల్లితండ్రులు %-% ఉపాధ్యాయుల మార్గదర్శనంలో ఆనందకరమైన జీవితాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. మొబైల్ ఫోన్, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి స్వీయ క్రమశిక్షణతో చదవాలని, సకారాత్మక ఆలోచన దృక్పథం కలిగి ఉండాలని ఆయన సూచించారు. క్రీడలు, సంగీతం, నృత్యం వంటి సహపాఠ్య కార్యకలాపాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, వాటిలో నైపుణ్యం సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. శాస్త్రీయ దృక్పథం కలిగి మూఢనమ్మకాల నుంచి దూరంగా ఉండి ఆత్మవిశ్వాసంతో జీవించాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై మాతృసమాన ప్రేమ చూపించి, వారి సమస్యలను పరిష్కరించడంలో స్నేహపూర్వక ధోరణి పాటించాలన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక సమస్యలు గమనించిన వెంటనే సంబంధిత ప్రభుత్వ వైద్యులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య, సీఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి, ఎంఈఓ సునీత రాణి, ఎస్ఐ దివ్య, ఆచార్య రవికుమార్, సైకియాట్రిస్ట్ ప్రహసిత్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం భాస్కర్ రెడ్డి, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి





**రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి**
**నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి వాకాటి శ్రీహరి**
**మత్స్యశాఖపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ....122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామని స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చి చేపలు పంపిణి ప్రారంభానికి ఈ వారంలో ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు.

## టీబీ రోగులకు పోషణ కిట్ల పంపిణీ

**మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ సహకారం**




**వరంగల్, నవంబర్ 3(జై భీమ్ న్యూస్)**

టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ సహకారంతో 40 నిక్షయ్ పోషణ కిట్లను టీబీ వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అల్లెం అప్పయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్షయ వ్యాధి బాధితులు సమయానికి మందులు వాడడం, పోషకాహారాన్ని తీసుకోవడం వల్ల త్వరగా కోలుకోవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో బాధ్యతగా ఒక టీబీ రోగిని ఆరు నెలలపాటు దత్తత తీసుకొని మానసిక ధైర్యం, పోషణ సహాయం అందిస్తే రోగుల ఆరోగ్యపరమైన మెరుగుదల వేగంగా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డా. హిమబిందు, మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, మనుస్ సంస్థ ప్రతినిధి మహేష్, జిల్లా టీబీ కోఆర్డినేటర్ నగేష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ విజయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల షెడ్యూల్ విడుదల

**బి.కాం (బి.ఎస్.ఎఫ్.ఐ), ఈ-కామర్స్, బి.ఎస్సి (హెల్త్‌కేర్ మేనేజ్మెంట్) ఫీజు గడువు ప్రకటింపు**




**కరీంనగర్, నవంబర్ 3(జై భీమ్ న్యూస్)**

శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని బి.కాం (బి.ఎస్.ఎఫ్.ఐ) ఈ%-%కామర్స్, బి.ఎస్సి (హెల్త్‌కేర్ మేనేజ్మెంట్) కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షల ఫీజు గడువును విశ్వవిద్యాలయం విడుదల చేసింది. పరీక్షలు నవంబర్ నెలలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్ష ఫీజును నవంబర్ 7వ తేదీలోపు చెల్లించవలసిందిగా సూచించారు. అలాగే రూ.300 అపరాధ రుసుముతో నవంబర్ 10 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, బి.ఏ., బి.కాం., బి.ఎస్సి. కోర్సుల రెగ్యులర్, బ్యాక్లాగ్ విద్యార్థుల కోసం కూడా పరీక్షల తేదీలను ప్రకటించారు. ఈ పరీక్షలు నవంబర్ 13వ తేదీ నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు జరగనున్నట్లు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డి. సురేష్‌కుమార్ తెలిపారు. పరీక్షల సమయపట్టిక, ఇతర వివరాలను విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో లేదా ఆయా కళాశాలల్లో తెలుసుకోవచ్చని ఆయన సూచించారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం - సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)**



జిల్లాలో మహిళలు, యువతులు, బాలికల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ తెలిపారు. ఆకతాయిలు లేదా ఇతర వేధింపుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళల భద్రత కోసం జిల్లాలో షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు నిరంతరం పనిచేస్తున్నాయని సీపీ స్పష్టం చేశారు. విద్యార్థినులు, మహిళలు ఎవరైనా వేధింపులకు గురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కళాశాలలు, పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, కార్యాలయాల్లో వేధింపులు జరిగినా, బాలికలపై లైంగిక వేధింపులు జరిగినా వెంటనే షీ టీమ్ పోలీసులను సంప్రదించాలని సూచించారు. అక్టోబర్ నెలలో జిల్లావ్యాప్తంగా షీ టీమ్స్ ద్వారా 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కరీంనగర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్, హుజురాబాద్ సబ్‌డివిజన్‌లలో షీ టీమ్ స్టాల్స్ ఏర్పాటు చేసి, వీడియోల ద్వారా షీ టీమ్ కార్యకలాపాలు, 'టి సేఫ్' యాప్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారని పేర్కొన్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను ఉపయోగించే సమయంలో మహిళలు భద్రతా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అక్టోబర్ నెలలో షీ టీమ్స్ ద్వారా 8 క్రిమినల్ కేసులు, 2 పెట్టీ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 13 మందికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారని, 70 హాట్‌స్పాట్‌లలో నిఘా ఉంచి 38 మంది ఆకతాయిలను పట్టుకున్నట్లు వివరించారు. నేరుగా పోలీసులను సంప్రదించలేని వారు తమ వివరాలు గోప్యంగా ఉంచబడేలా డయల్ 100 లేదా 87126 70759 నంబర్‌కు సమాచారం ఇవ్వవచ్చని సీపీ తెలిపారు. ఒంటరిగా ప్రయాణించే మహిళలు భద్రత కోసం తప్పనిసరిగా 'టి సేఫ్' యాప్ ఉపయోగించుకోవాలని సూచించారు. మహిళలను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు.

## వరద బాధితులను ఆదుకుంటాం: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**ఉద్యోగుల సహకారంతో 500 నిత్యావసర కిట్లు, బెడ్‌షీట్లు పంపిణీ**



**హనుమకొండ, నవంబర్ 3(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఐఏఎస్ వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల సహాయార్థం టీఎన్జీవో, టీజీవో, ట్రేస్సా, జిల్లా అధికారుల వెల్ఫేర్ సంఘం, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఐటీఐ తదితర శాఖల సహకారంతో సేకరించిన 500 నిత్యావసర సరుకుల కిట్లు మరియు బెడ్‌షీట్లు పంపిణీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఉద్యోగులు వరద ప్రభావిత ప్రజల కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయాన్ని అందించడం అభినందనీయ విషయం. సామాజిక బాధ్యతగా ఉద్యోగులు ప్రజల కోసం కృషి చేయడం స్ఫూర్తిదాయకం," అని పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ కలెక్టర్ టీఎన్జీవో, టీజీవో నేతలను పిలిచి వరద బాధితుల కోసం సహాయం అందించాలని కోరడంతో, జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు మనస్ఫూర్తిగా ముందుకు వచ్చారు. ఈ మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఇచ్చిన కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీవో అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస కుమార్, రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్ రావు, డిఆర్‌డిఓ మేన శ్రీను, ట్రేస్సా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట ఎమ్మార్వో బావూసింగ్, ఆసనాల శ్రీనివాస్, జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు డాక్టర్ ప్రవీణ్, బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికిల రాజేష్, పోలురాజు, దాస్య నాయక్, రాజ్యలక్ష్మి, ఎంపిడిఓల సంఘం నేత కూతురు శ్రీనివాస్ రెడ్డి, ఎంటిపిఓల సంఘం రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్పూర్ గుడిసె సెంటర్ కు సర్వేకు రాని అధికారులు : సిపిఎం విమర్శ




**హన్మకొండ, నవంబర్ 3(జై భీమ్ న్యూస్)**

మొంథా తుఫాన్ ప్రభావంతో హనుమకొండ జిల్లా గోపాల్పూర్ గుడిసె సెంటర్‌లోని గుడిసెలు భారీగా దెబ్బతిన్నాయి. గేట్లు ఎత్తకపోవడం వల్ల చెరువు నీరు ఉప్పొంగి పలు కాలనీలు, ముఖ్యంగా సిపిఎం గుడిసెలు పూర్తిగా మునిగిపోయి కొంతమంది నివాసితుల గుడిసెలు కొట్టుకుపోయాయి. ఈ పరిస్థితిలో అధికారులు సర్వే నిర్వహించేందుకు రావలసినప్పటికీ, కొంతమంది రాజకీయ ప్రభావం ఉన్న వ్యక్తులు అధికారులను అడ్డుకుంటున్నారని సిపిఎం మండల నాయకులు ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న రేణుక, ఎల్లమ్మ కాలనీ వాసులు, టీఎన్జీవోస్ కాలనీ, పోచమ్మగుడి, ఆంజనేయగుడి సెంటర్ వాసులు ఇప్పటివరకు ఎటువంటి సర్వే కూడా చూడలేదని తెలిపారు. సిపిఎం మండల పశ్చిమ కార్యదర్శి వి. వీరన్న మాట్లాడుతూ పేదల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఉన్నత కుటుంబాల ఇళ్లను మాత్రమే సర్వే చేస్తున్నారు. గోపాల్పూర్ చెరువును రిజిస్ట్రేషన్ చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్న వ్యక్తులు రాజకీయ ముసుగులో ఈ సర్వేను అడ్డుకుంటున్నారు అని విమర్శించారు. జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకుని రాజకీయ జోక్యంలేకుండా న్యాయంగా సర్వే నిర్వహించాలనీ, లేకపోతే బాధిత గుడిసెవాసులతో కలసి కలెక్టర్ కార్యాలయానికి ముట్టడికి వెళ్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కూలిపోయిన గుడిసెలను సందర్శించి బాధితులను పరామర్శించారు. గేట్లు ఎత్తి ముందస్తు చర్యలు తీసుకుని ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదు. ప్రజలు రాజకీయ ముసుగులో నాటకాలు ఆడే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి, అని సూచించారు. ఈ పర్యటనలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వి.రాజు, రమేష్, రాధిక, సాంబన్న, సబిత, పద్మ, లాలు, బిల్‌కిస్, స్వప్న, మానస, మంజుల, సమ్మయ్య, మల్లమ్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగ పరుచుకోండి. జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ వి.బి.నిర్మలా గీతాంబ







**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్- నవంబర్ 15వ తేదీన శనివారం రోజున ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ వి.బి నిర్మల గీతాంబా తెలియజేశారు. వరంగల్ న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాలను నిర్వహించడం జరిగింది. మొదటగా ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత న్యాయమూర్తులు, పోలీసు ఉన్నతాధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మాట్లాడుతూ నవంబర్, 15-2020 శనివారం రోజున నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు, చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టు లలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి, సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఎం. సాయి కుమార్, ఇతర న్యాయమూర్తులు, పోలీస్ ఉన్నతాధికారులు గిరి కుమార్ కలకోట, నరసయ్య, రవీందర్ రెడ్డి, యన్.వెంకటేష్ ఇతర పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి



**రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి**

**మత్స్యశాఖపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు.రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ సమీక్షించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు.రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభి యోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఒక రిజర్వాయర్లు, 70 పెరినియల్ చెరువులు, 635 సీజనల్ చెరువులలో కోటి 93 లక్షల చేప పిల్లల పంపిణీ విడుదల ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, సీనియర్ అసిస్టెంట్ రియాజ్ అహ్మద్ ఖాన్ అధికారి పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో ఆత్మహత్యాయత్నం చేసిన మహిళను రక్షించిన జిఆర్పి సిబ్బంది



**వరంగల్, నవంబర్ 3 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ గిర్మాజిపేటకు చెందిన గుండె కానీ శృతి (32) అనే మహిళ కుటుంబ కలహాలతో మానసిక ఆందోళనకు గురై ఈరోజు వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద ఆత్మహత్యకు యత్నించారు. సమయానికి అప్రమత్తమైన జిఆర్పి-వరంగల్ సిబ్బంది ఆమెను కాపాడి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. హెడ్ కానిస్టేబుల్స్ కె.భాస్కర్, ఎస్.రవీందర్‌రెడ్డి, మహిళా కానిస్టేబుల్ కె.ప్రశాంతి లు తక్షణమే చర్యలు తీసుకొని మహిళను సురక్షితంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తదుపరి దర్యాప్తులో ఆ మహిళ కుటుంబ సమస్యల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలిసింది. అనంతరం ఆమె భర్త నరేష్, బంధువు బాబు లను పిలిపించి భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి పరస్పర అవగాహన కల్పించిన పోలీసులు, మహిళను భర్తకు అప్పగించారు. జిఆర్పి సిబ్బంది సమయస్ఫూర్తితో ప్రాణాపాయం తప్పించారని స్థానికులు ప్రశంసించారు.

# ఘనంగా భద్రకాళి దేవస్థానంలో కార్తీక దీపోత్సవం



**వరంగల్, నవంబర్ 3(జై భీమ్ న్యూస్)**

శ్రీ భద్రకాళి దేవస్థానంలో సోమవారం దేవాదాయ శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ ఆదేశాల మేరకు కార్తీక దీపోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా భద్రేశ్వర స్వామివారికి లక్ష బిల్వార్చన నిర్వహించగా, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా భక్తి స్ఫూర్తిని పెంపొందించే కూచిపూడి నృత్యం మరియు కర్ణాటక సంగీత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. తరువాత దేవాలయానికి విచ్చేసిన నారీమణులకు వాయినములు అందజేశారు. ఈ వేడుకలో శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ సభ్యులు, భక్తులు, దేవస్థాన సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సౌత్ ఆసియన్ పారా త్రో బాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికైన రాజకుమార్ కు ఆర్థిక సాయం

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

డిసెంబర్ 8 నుండి 10 వరకు శ్రీలంకలోని రత్నపుర ఇండోర్ స్టేడియంలో జరగనున్న "మొదటి సౌత్ ఆసియన్ పారా త్రో బాల్ ఛాంపియన్‌షిప్" లో పాల్గొనడానికి కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల సి.ఎస్.ఇ. విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి రాజ్‌కుమార్ ముప్పిడి ఎంపికయ్యారు అని. విశ్వవిద్యాలయం "పర్సన్స్ విత్ డిఫరెంట్లీ ఎబుల్డ్" విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎ. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్‌కుమార్ ముప్పిడికు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు ద్వారా రూపాయలు . 25,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయాన్ని యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య, వైస్‌చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య టి. మనోహర్, ఆచార్య ఈసం నారాయణ, డాక్టర్ ఎల్.పి. రాజ్‌కుమార్ పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు రాజ్‌కుమార్ ముప్పిడిని అభినందించారు.





# బస్సు ప్రమాదంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి

**కుటుంబంలో అంతులేని విషాదం**

**హైద్రాబాద్, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రాష్ట్రాన్ని కుదిపేసింది. ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీకొనడంతో జరిగిన ఈ దుర్ఘటనలో ఇప్పటి వరకు 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపగా, ఒక కుటుంబంలో అంతులేని దుఃఖాన్ని మిగిల్చింది. ఒకే తల్లిదండ్రులకు పుట్టిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఈ ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ కుటుంబం ఈ ఘటనతో శోకసంద్రంలో మునిగిపోయింది. ఆయన కుమార్తెలు నందిని, సాయిప్రియ, తనూష హైదరాబాద్‌లో చదువుకుంటున్నారు. ఇటీవలే బంధువుల పెళ్లి కోసం స్వగ్రామానికి వచ్చి, వేడుకలు ముగించుకుని తిరిగి హైదరాబాద్‌కు బయల్దేరారు. కానీ, నగరానికి చేరుకునేలోపే మృత్యువు వారిని కబళించింది. కొద్ది గంటల కిందట నవ్వుతూ మాట్లాడిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు, ఒక్కసారిగా శవాలుగా మారిపోవడంతో కుటుంబం తట్టుకోలేని విషాదంలో కూరుకుంది. తండ్రి ఎల్లయ్య గౌడ్ తన ముగ్గురు కుమార్తెలను కోల్పోవడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పెళ్లి వేడుకలో ఆనందంగా గడిపిన ఆ కుటుంబం క్షణాల్లో శోక సముద్రంలో మునిగిపోయింది.



# ఒకరిద్దరి ధనదాహానికి భూ కబ్జాలు





**ప్రజావసరాలకు వాటిని కాపాడాలంటూ విన్నపాలు**
**హైడ్రా ప్రజావాణికి 61 ఫిర్యాదులు**

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

ఒకరిద్దరి ధన దాహానికి ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నాయని హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి వచ్చిన పలువురు వాపోయారు. ఆర్థిక, అంగ బలంతో చేస్తున్న కబ్జాలను నియంత్రించి.. ఆయా ప్రాంతాల్లో ఉన్న వేలాది మందికి ప్రయోజనం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా హైడ్రా చర్యలను అభినందించారు. అదే భరోసాతో తాము కూడా వచ్చామని పలువురు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలంలోని మల్లాపూర్ విలేజ్‌లో ఏ.ఎం.ఆర్ టౌన్‌షిప్‌లో 2 పార్కులతో పాటు.. రెండు రహదారులను ఆక్రమించేశారంటూ టౌన్‌షిప్ నివాసితుల ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అలాగే సంగారెడ్డి జిల్లా రామచంద్రాపూరం సాయినగర్ కాలనీలో నాలా పక్కన ఉన్న ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయని శ్రీ సాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. అమీర్‌పేట మండలం సంజీవరెడ్డి నగర్ సర్వే నంబరు 102/1, 102/3 లో 1550 గజాల స్థలం పార్కుకోసం కేటాయించగా దానిని కబ్జా చేస్తున్నారంటూ అక్కడి నివాసితులు వాపోయారు. ఇలా నగరం నలుమూలల నుంచి సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 61 ఫిర్యాదులందాయి. వీటిని హైడ్రా అదనపు కమిషనర్ ఎన్.అశోక్ కుమార్ పరిశీలించి.. వాటి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.ఫిర్యాదులు ఇలా..సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పెద్ద చెరువుకు ఉన్న అలుగు ఎత్తు పెంచడమే కాకుండా.. ఉన్ననాలుగు తూములను పూర్తిగా మూసేయడంతో ఏటా దాని విస్తీర్ణం పెరిగిపోయి పై భాగంలో ఉన్నలే ఔట్‌లన్నీ మునిగిపోతున్నాయని ప్లాట్ యజమానులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. గతంలో 93 ఎకరాల మేర ఉన్న చెరువు ఇప్పుడు 400 ల ఎకరాలకు పైగా విస్తరించి ఉందని పేర్కొన్నారు. ఈ చెరువు నుంచి నీళ్లు బయటకు పోకపోవడంతో కింద ఉన్న కుమ్మరికుంట, బందంకొమ్ము, శాంబునికుంట, ఇసుకబావి చెరువులకు నీరందక అవి కబ్జాలకు గురి అవుతున్నాయని ఫిర్యాదులో వివరించారు. దాదాపు 4 దశాబ్దాలుగా ఉన్న ఈ సమస్యను హైడ్రా వెంటనే పరిష్కరించాలని కోరారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ అన్నోజీగూడ సర్వే నంబరు 44, 45లో పాఠశాల భవనానికి కేటాయించిన 1967 గజాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురి అవుతోంది. వెంటనే ఈ స్థలానికి ఫెన్సింగ్ వేసి కాపాడాలని హైడ్రా ప్రజావాణిలో శ్రీ వెంకట సాయి కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ లోని సర్వే నంబరు 75 లో ప్రభుత్వ భూమి 1.23 ఎకరాల ఉంది. అందులో 1.10 ఎకరాలు ఇప్పటికీ ఖాళీగా ఉంది. ఆ స్థలాన్ని కాపాడడంతో పాటు.. పార్కు కోసం కేటాయిస్తే శ్రీరాంనగర్ నివాసితులకు ఎంతో వెసులుబాటుగా ఉంటుందని హైడ్రా ప్రజావాణిలో అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. గతంలో 100 ఎకరాల భూమిలో వెయ్యికి పైగా ప్లాట్లతో శ్రీరాంనగర్ కాలనీ లే ఔట్ వేశారు. ఇందులో ఎక్కడా పార్కుకోసం గజం స్థలం కూడా వదల్లేదు.. నాలా పక్కన ఉన్న 1.10 ఎకరాల భూమిని పార్కుకోసం కేటాయించాలని ఆ కాలనీ ప్రతినిధులు కోరారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని గుట్టలబేగంపేటలోని మేడికుంట చెరువును కాపాడాలంటూ అక్కడి నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. 24.19 ఎకరాలున్న చెరువుకు ఒక వైపు 80 అడుగుల రహదారి ఉండగా,లోపలి వైపు నుంచి ఆక్రమణలు గురౌతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ్మిడికుంట - సున్నం చెరువు మధ్య ఈ చెరువు అనుసంధానంగా ఉండేదని.. ఇప్పుడీ చెరువు ఆక్రమణలకు గురైతే.. భూగర్భ జలాలకు ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. వెంటనే ఆక్రమణలు తొలగించి పూర్తి స్థాయిలో చెరువును అభివృద్ధి చేయాలని కోరారు.

# ఆన్‌లైన్ పెట్టుబడి మోసాల్లో ముగ్గురు అరెస్ట్

**సైబర్ క్రైమ్ పోలీసులు బహిర్గతం**

**హైదరాబాద్, నవంబర్ 3(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఆన్‌లైన్ పెట్టుబడి మోసాల్లో ప్రమేయం ఉన్న ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మడతల రమేష్ రెడ్డి, గండి శ్రీను, గుర్రపుకొండ శ్రీధర్ అనే ముగ్గురు వ్యక్తులు ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలకు సంబంధించి హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నం. 362/2025, 867/2025, 1328/2025 కేసులలో ప్రధాన నిందితులుగా గుర్తించారు.

**మోసపూరిత పెట్టుబడి యాప్‌లతో ప్రజల మోసం...**


వీరు వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా ప్రజలకు నకిలీ పెట్టుబడి పథకాలను పంపిణీ చేస్తూ, విఐపి - 2012 స్టాక్ గ్రోత్ స్ట్రాటజీస్, హొరిజాన్ కాపిటల్, టీ14 అమీర్ సింగ్ కమ్యూనిటీ వంటి పేర్లతో పెట్టుబడులకు ఆహ్వానించారు. బాధితులను నకిలీ స్టాక్ ట్రేడింగ్, క్రిప్టో ప్లాట్‌ఫారమ్‌లలో (ఎస్.ఎం.సి ఎస్.టీ.కే ట్రేడింగ్ యాప్, వాలియంట్‌కాపిటల్ యాప్) పెట్టుబడి పెట్టేలా మోసం చేశారు. ప్రారంభంలో లాభాలు చూపించి విశ్వాసం సంపాదించిన నిందితులు, తరువాత ఉపసంహరణ అభ్యర్థనలను బ్లాక్ చేసి బాధితులను మోసగించారు.

**ముగ్గురు నిందితుల వివరాలు..**

మడతల రమేష్ రెడ్డి (25, గుంటూరు): సిటీ యూనియన్ బ్యాంక్‌లో రమేష్ ట్రేడర్స్ పేరుతో ఖాతా తెరచి ప్రతి లావాదేవీపై 15% కమిషన్ తీసుకున్నాడు. గండి శ్రీను (31, విశాఖపట్నం): హెచ్. డి.ఎఫ్.సి బ్యాంక్ ఖాతా ద్వారా మోసాలకు సహకరించి 10% కమిషన్ సంపాదించాడు. గుర్రపుకొండ శ్రీధర్ (43, విజయవాడ): ఎస్ బ్యాంక్ ఖాతా ద్వారా లావాదేవీలను సులభతరం చేసి 20% కమిషన్ తీసుకున్నాడు. మూడు కేసుల ద్వారా బాధితులు కోల్పోయిన మొత్తం సుమారు ?59 లక్షల రూపాయలు. క్రైమ్ నం. 362/2025లో ?37.82 లక్షలు, క్రైమ్ నం. 867/2025లో ?9.72 లక్షలు, క్రైమ్ నం. 1328/2025లో ?11.50 లక్షలు. స్వాధీనం చేసుకున్న వస్తువులు... పోలీసులు ఒప్పో మొబైల్, పోకో హ్యాండ్‌సెట్, ఎస్బిఐ, ఐ.డి.ఎఫ్.సి బ్యాంక్ డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు ఇన్‌స్పెక్టర్ ఎస్. నరేష్ నేతృత్వంలో, సైబర్ క్రైమ్ ఏసీపీ శివ మారుతి పర్యవేక్షణలో కొనసాగుతోంది.

**ప్రజలకు హెచ్చరిక...**

సైబర్ క్రైమ్ పోలీసులు ప్రజలకు అప్రమత్తత సూచించారు. తెలియని నంబర్ల ద్వారా వాట్సాప్ లేదా టెలిగ్రామ్ గ్రూపులలో షేర్ అయ్యే పెట్టుబడి పథకాలను నమ్మవద్దు. పెట్టుబడి చేసే ముందు ఎస్‌ఈబిఐ అధికారిక వెబ్‌సైట్ (www.sebi.gov.in) ద్వారా ధృవీకరించుకోవాలని సూచించారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వాగ్దానం చేసే వ్యక్తులు లేదా ప్లాట్‌ఫామ్‌లపై నమ్మకం పెట్టుకోవద్దని హెచ్చరించారు. నకిలీ పెట్టుబడి యాప్‌ల వలలో పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, సైబర్ క్రైమ్ యూనిట్, హైదరాబాద్ నగరం తెలిపారు.





# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి దేశద్రోహ చర్య : ఎం.ఆర్.పి.ఎస్

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి గారిపై జరిగిన అమానుష దాడిని దేశద్రోహ చర్యగా పేర్కొంటూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం.ఆర్.పి.ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ తీవ్రంగా ఖండించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో దేశభక్తులు ఎవరో, దేశద్రోహులు ఎవరో అనే అంశంపై విస్తృత చర్చ జరగాల్సిన సమయం వచ్చిందని అన్నారు. మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ, "రాజ్యాంగాన్ని ధిక్కరించే వారు,చట్టాలను విధ్వంసం చేసే వారు దేశద్రోహులు. చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి గారిపై బూటుతో దాడి జరిగినా ఇప్పటివరకు చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం తీవ్రంగా ఖండనీయము" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ధర్మం ముసుగులో దాడులు చేస్తే కేసులు ఉండవా? అరెస్టులు జరగవా? శిక్షలు పడవా? ధర్మం పేరుతో దాడులు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానించడం ఈ దేశానికి మచ్చ" అని మండిపడ్డారు. అలాగే ఆయన పేర్కొంటూ, "రాజ్యాంగం ఏర్పడకముందు దళితులు మనుషులుగా కూడా పరిగణించబడలేదు. రాజ్యాంగం వల్లే దళితులు ఉన్నత స్థానాలకు చేరుకున్నారు.గవాయి గారిపై దాడి అంటే దళితులపైనే కాకుండా రాజ్యాంగంపైనే దాడి. రాజ్యాంగాన్ని ధిక్కరించే, చట్టాలను విధ్వంసం చేసే వారు దేశద్రోహులుగానే నిలుస్తారు" అని స్పష్టం చేశారు. మరియు, "దళిత జడ్జీలపై కూడా న్యాయవ్యవస్థలో వివక్షత ఉంది. ఉన్నత వర్గాల జడ్జీలు



వ్యాఖ్యలు చేస్తే దానిని న్యాయసమీక్షగా తీసుకుంటారు. కానీ దళిత జడ్జీలు మాట్లాడితే దానిని ధిక్కారంగా భావిస్తారు. జస్టిస్ కర్ణన్ గారికి విధించిన శిక్ష అందుకు నిదర్శనం" అని వ్యాఖ్యానించారు. అదేవిధంగా, "ఢిల్లీ పోలీసులు, జాతీయ మానవ హక్కుల కమిషన్ గవాయి గారిపై దాడిని సుమోటోగా ఎందుకు స్వీకరించలేదు? ఒకవేళ ఉన్నత వర్గానికి చెందిన జడ్జిపై దాడి జరిగి ఉంటే వ్యవస్థలు ఈ విధంగా మౌనంగా ఉండేవా?" అని ప్రశ్నించారు. మంద కృష్ణ మాదిగ నవంబర్ 17న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమానికి పిలుపునిస్తూ, "దేశ రాజధానిలో లక్షలాది దళితులు,అణగారిన వర్గాల ప్రజలు, ప్రజాస్వామికవాదులు కలిసి రాజ్యాంగ పరిరక్షణ కోసం, న్యాయవ్యవస్థ గౌరవం కోసం, దళితుల ఆత్మగౌరవం కోసం భారీ ర్యాలీ చేపడతాం" అని ప్రకటించారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన దళితుల ఆత్మగౌరవ ర్యాలీ విస్తృతంగా విజయవంతమైనప్పటికీ, కొన్ని పత్రికలు, వార్తా చానళ్లం ఆ ర్యాలీ వార్తలను నిర్లక్ష్యం చేయడం తీవ్రంగా నిరసనీయమని ఆయన పేర్కొన్నారు. "దళితుల పోరాటాన్ని ప్రచారం చేయకుండా, నిందితుల వైపు నిలవడం కొన్ని మీడియా సంస్థల దురుద్దేశాన్ని బయటపెడుతోంది. దళిత సమాజం దీన్ని గమనిస్తోంది" అని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎం.ఎస్.పి. జాతీయ నాయకుడు సొట్ట నరేంద్రబాబు మాదిగ,రాష్ట్ర అధ్యక్షులు ఇంజం వెంకటస్వామి మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టీవీ నరసింహా మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు ఇటిక కిషన్ మాదిగ,డప్పు మల్లికార్జున మాదిగ,రేణుక మాదిగ,సుజాత మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

**రామన్నపేటలో 54 క్వింటాల అక్రమ నిల్వలతో దుకాణం సీజ్**

**వరంగల్, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)**

జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు వరంగల్ నగర పరిధిలోని రేషన్ దుకాణాలపై సమన్వయపూర్వకంగా దాడులు నిర్వహించి, సరఫరా వ్యవహారాల్లో జరుగుతున్న అక్రమాలను బహిర్గతం చేశారు. ఈ తనిఖీల్లో రామన్నపేటలోని ఓ రేషన్ దుకాణంలో భారీగా బియ్యం నిల్వలను అక్రమంగా ఉంచినట్లు గుర్తించారు. తనిఖీలో దుకాణ యజమాని అధికారిక రికార్డుల్లో చూపిన మొత్తానికి విరుద్ధంగా 54 క్వింటాల రేషన్ బియ్యంను అక్రమ మార్గంలో తరలించి నిల్వ చేసినట్లు బయటపడింది. దీనిపై పోలీసులు సంబంధిత యజమానిపై 6ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేసి, దుకాణాన్ని సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ అధికారులు... రేషన్ సరుకులను బ్లాక్ మార్కెట్లోకి మళ్లించడాన్ని అసలు సహించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని. విచారణ కొనసాగుతున్నదని, మరికొంతమంది వ్యక్తులు కూడా ఈ అక్రమ కార్యకలాపాల్లో భాగమై ఉన్నారనే అనుమానాలున్నాయని చెప్పారు. అధికారులు, సరఫరా విభాగ ప్రతినిధులు, టాస్క్ ఫోర్స్ బృందం కలిసి మార్కెట్లోని ఇతర రేషన్ దుకాణాలను కూడా తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు సరసమైన ధరల్లో రేషన్ సరుకులు అందేలా చర్యలు చేపడతామని, ఈ దిశగా సిస్టమాటిక్ చెకింగ్ కొనసాగుతుందని పేర్కొన్నారు.

**పోలీసుల హెచ్చరిక..**

రేషన్ సరుకుల రిజిస్ట్రేషన్, పంపిణీ పత్రాలలో ఎటువంటి లోపాలు గమనించినా ప్రజలు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, సరుకుల రసీదులు, పంపిణీ షెడ్యూల్స్‌ను సురక్షితంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికార విచారణ అనంతరం పూర్తి నివేదికను వెలువరించనున్నట్లు పోలీసులు తెలిపారు.

# బెట్టింగ్ వ్యసనానికి బలి అయిన కానిస్టేబుల్



**హైద్రాబాద్, నవంబర్ 3(జై భీమ్ న్యూస్)**

ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్ వ్యసనానికి లోనై ఒక పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడిన దారుణ ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, మహబూబ్ సాగర్ చెరువు కట్టపై కల్వేర్‌కి చెందిన సందీప్ (కానిస్టేబుల్) తుపాకీతో కాల్చుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఏడాదిగా సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సందీప్ కొంతకాలంగా ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌కు బానిసయ్యాడు. ఆన్‌లైన్ గేమ్స్‌లో భారీగా డబ్బులు కోల్పోయి, అప్పులు చేసినట్లు సమాచారం. అప్పులు చేసిన సహచర కానిస్టేబుళ్లు తిరిగి డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో మానసిక ఆందోళనకు గురైన సందీప్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఘటన స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరాలు సేకరించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తిరుమలాయపల్లి గ్రామంలో ఐకేపీ సెంటర్ ఘనంగా ప్రారంభం

**వెన్నల గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు గారి చేతుల మీదుగా ప్రారంభం**

**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో రైతుల అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది. వెన్నల గ్రామై క్య సంఘం ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటైన ఐకేపీ (ఇందిరా కాంతి పథకుల సమాఖ్య) సెంటర్ ఈరోజు ఘనంగా ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మండలపార్టీ నాయకులు రైతుల చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సెంటర్ ప్రారంభోత్సవంతో గ్రామమంతా ఉత్సాహం, ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "రైతు బలంగా ఉంటే దేశం బలపడుతుంది. ప్రతి గ్రామంలో ఇలాంటి ఐకేపీ సెంటర్లు ఉండటం రైతుల ఆర్థిక శక్తిని పెంచుతుంది. కలెక్టర్ గారి దూరదృష్టి, వెన్నల గ్రామైక్య సంఘం కృషి అభినందనీయం" అన్నారు. వెన్నల గ్రామైక్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.."ఈ ఐకేపీ సెంటర్ రైతులకు పంట సేకరణ, మార్కెట్ సదుపాయాలు, మరియు సమూహ అభివృద్ధికి కేంద్రంగా నిలుస్తుంది. ఇది గ్రామ అభివృద్ధికి చిహ్నంగా మారుతుంది" అన్నారు. గ్రామ రైతులు,మహిళా సంఘాలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,రైతు సంఘ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# చిరంజీవి ఎనర్జీ వీర లెవల్

### మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్

జగపతిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్ము రా' టాక్ షోలో మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీ ప్రసాద్ సందడి చేశారు. జగపతి బాబు అడిగిన పలు ప్రశ్నలకు డీఎస్పీ ఆసక్తికర సమాధానాలు చెప్పారు. అలాగే 'అత్తారింటికి దారేది' సినిమాలో 'నిన్ను చూడగానే చిట్టి గుండె' సాంగ్‌ను సరదాగా రోడ్డు మీద నడిచేటప్పుడు రాసినట్లు ఆయన చెప్పారు. తన ఎనర్జీని మ్యాచ్ చేసే హీరో చిరంజీవి అని చెప్పారు. ఆయన ఎనర్జీ మరో లెవల్ అనీ, దాన్ని వర్ణించలేమని అన్నారు దేవి. తన పాటల్లో ఖడ్గంలోని 'నువ్వు నువ్వు' సాంగ్ ఎంతో ఫేమస్ అని, ప్రేమను వ్యక్తపరచడానికి ఆ పాటనే ఎక్కువగా ఉపయోగించు కుంటారని దేవి చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ కావాని కలలు కన్నప్పటి నుంచి నా పాటకు చిరంజీవి డ్యాన్స్ ఎప్పుడు వేస్తారా అని ఎదురుచూశాను. ఇప్పటికీ చిరంజీవి నా పాటకు డ్యాన్స్ వేస్తే ఆశ్యర్యపోయి చూస్తుంటానన్నాడు. పెళ్లి చేసుకుంటావా? అనే ఆప్షన్ పక్కన ఏది పెట్టినా ఆ ఆప్షన్నే అంగీకరిస్తాను. అందుకే మీ ప్రశ్నకు సమాధానం ముందు హీరో అవుతాను. చాలా స్క్రిప్ట్‌లు వస్తున్నాయి. ఏదైనా కథ నాకు నచ్చితే దానికి ఓకే చెబుతాను. మనం ఏదైనా బలంగా కోరుకుంటే అది నెరవేరుతుందని నేను నమ్ముతా. నాకు ఇళయరాజా దేవుడితో సమానం. ఒక్కసారైనా ఆయన్ని చూడాలి అనుకునేవాడిని. అలాంటిది గతేడాది ఆయన నా స్టూడియోకు వచ్చారు. ఆరోజును ఎప్పటికీ మర్చిపోలేను. ఆర్య సినిమాలో 'అ అంటే అమలాపురం..' అంతకుముందు 'వంగతోట మలుపు కాడా..' అనే పాట కంపోజ్ చేశాను. ఆ సాంగ్ విని సుకుమార్ అలాంటి పాటే కావాలన్నారు. ఆ రెండూ సూపర్ హిట్ అయ్యాయి. సుకుమార్ నాకు సోదరుడితో సమానం అని వెల్లడించారు.







# నానికి తల్లిగా సోనాలి కులకర్ణి

సోనాలి కులకర్ణికి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. మరాఠీ, హిందీ, గుజరాతీ, తమిళ, ఇంగ్లీష్ చిత్రాలలో నటించిన సోనాలీ కులకర్ణి ఏ పాత్ర చేసినా అందులోకి పరకాయ ప్రవేశం చేస్తుంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' మూవీలో సోనాలి కులకర్ణి కీలక పాత్రను పోషిస్తోంది. నవంబర్ 3 సోనాలి కులకర్ణి పుట్టిన రోజు. ఈ సందర్భంగా 'ది ప్యారడైజ్' మేకర్స్ ఆమెకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సినిమా నుండి వచ్చిన 'రా స్టేట్ మెంట్' గ్లింప్స్ కు సోనాలి కులకర్ణి ఇచ్చిన వాయిస్ నూ ఎవ్వరూ అంత తేలికగా మర్చిపోరు. ఓ పెక్యులర్ మాడ్యుల్ లో సోనాలి కులకర్ణి 'రా' గా చెప్పిన డైలాగ్స్ డైనమేట్ మాదిరి పేలాయి. ఆ గ్లింప్స్ లోని వాయిస్ ను వింటే... నాని తల్లి పాత్రను సోనాలి కులకర్ణి చేస్తోందనే విషయం బోధపడుతుంది. ఇందులో ఆమె పాత్ర కూడా అద్భుతంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. చాలామంది సోనాలి కులకర్ణి నటిస్తున్న తొలి తెలుగు సినిమా 'ది ప్యారడైజ్' అనుకుంటారు కానీ ఆమె చాలా కాలం క్రితమే తెలుగులో మోహన్ కోడా స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'ఎల్లమ్మ' అనే చిత్రంలో నటించింది. ఆ సినిమాలో నాజర్, రేవతి కీలక పాత్రలు పోషించారు. ఇక 'ది ప్యారడైజ్' విషయానికి వస్తే... ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తున్న ఈ మూవీలో మరో కీలక పాత్రను విలక్షణ నటుడు మోహన్ బాబు చేస్తున్నాడు. అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ సినిమా వచ్చే యేడాది మార్చి 26న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది.

# శివలో మోహన్‌బాబును రిజెక్ట్ చేసిన వర్మ





శివలో మోహన్‌బాబును రిజెక్ట్ చేసిన వర్మ

తెలుగు సినిమా చరిత్రను రాయాల్సి వస్తే, 'శివ'కు ముందు తర్వాత అంటూ పేర్కొంటారు సినీ విశ్లేషకులు. కేవలం తెలుగు మూవీపైనే కాదు, భారతీయ సినిమాలో ఒక ట్రెండ్‌ను సృష్టించింది. రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో నాగార్జున కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం కల్ట్ మూవీగా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అత్యాధునిక హంగులతో, 4కె విజువల్స్‌తో నవంబరు 14న ఈ మూవీ మరోసారి ప్రేక్షకులకు ముందుకు రానున్న సందర్భంగా ఈ ఆసక్తికర విషయాలు మీకోసం.. 'శివ' సినిమాలో నటించిన నాగార్జున, రఘువరన్, అమల ఇలా ఓ నలుగురైదుగురు మినహాయిస్తే, అందరూ కొత్తవారు. ఇందులోని ఓ పాత్ర కోసం విలక్షణ నటుడు మోహన్‌బాబు పేరును చిత్ర బృందం పరిశీలించింది. అటు దర్శకత్వశాఖతో పాటు, ఇతర టెక్నీషియన్స్ కూడా అప్పుడే ఇండస్ట్రీకి వచ్చారు. ఈ సినిమా కథా చర్చలు జరుగుతుండగా, రఘువరన్ దగ్గర రౌడీగా పనిచేసే గణెళిశ్ పాత్రకు ఎవరిని తీసుకోవాలా?అని చర్చిస్తుండగా, నిర్మాత అక్కినేని వెంకట్ మోహన్‌బాబు పేరును సూచించారు. హీరోకు వార్నింగ్ ఇచ్చే స్థాయి ఉండాలంటే అందరికీ తెలిసిన నటుడు అయితే బాగుంటుందని సలహా ఇచ్చారు. పైగా అప్పటికే ఆయన ప్రతినాయకుడిగా పలు పాత్రల్లో నటించి మెప్పించారు. ఆయనతో తనకున్న పరిచయంతో సులభంగా ఒప్పిస్తానని కూడా చెప్పారు. అయితే, ఇందుకు రాంగోపాల్‌వర్మ ససేమిరా అన్నారు. ఆ పాత్రలో మోహన్‌బాబును పెట్టుకుంటే ఆ సీన్ ఎఫెక్టివ్‌గా ఉండదని అన్నారట. అందుకు కారణం కూడా వర్మ చెప్పారు. 'తెలుగు ప్రేక్షకులకు మోహన్‌బాబు సుపరిచితులు. ఆయన నటన, డైలాగ్ డిక్షన్ ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి వ్యక్తి 'శివ' పాత్రకు వార్నింగ్ ఇస్తుంటే, ఆ పాత్రలో ప్రేక్షకుడికి మోహన్‌బాబు కనపడతారు తప్ప, కరుడుగట్టిన రౌడీ కనిపించదని వర్మ అన్నారట. దీంతో ఆ పాత్రలో విశ్వనాథ్ అనే నటుడుని తీసుకున్నారు. ఇక 'శివ'లో ఎలాంటి డూప్ లేకుండా నాగార్జున ఒక స్టంట్ చేశారు. లారీని పట్టుకుని సైకిల్‌పై వెళ్లడం. తనని చంపడానికి వచ్చిన రౌడీల నుంచి తప్పించుకునే క్రమంలో పాపను సైకిల్‌పై ఎక్కించుకుని నాగార్జున వెళ్తుంటారు. అప్పట్లో అది అంత డేంజరస్ షాట్ అని వర్మకు అనిపించలేదట. సైకిళ్లపై వెళ్లేవాళ్లు చాలా మంది లారీ చైన్‌లు, బస్సులను పట్టుకుని వెళ్లడం గమనించిన ఆయన అలాంటి సన్నివేశాన్నే ఇందులోనూ తీశారు. నాగార్జున కూడా ఎలాంటి భయం లేకుండా ఆ షాట్ చేశారు. ఇక క్లైమాక్స్‌లో భవంతిపై జరిగే ఫైట్ సీన్‌లో గాలి ఎఫెక్ట్ కోసం పెద్ద ప్రొఫెల్లర్‌ను మోసుకుంటూ పది అంతస్తులు ఎక్కింది చిత్ర బృందం. ఈ ÷ట్ సీక్వెన్స్‌లో నాగార్జున, రఘువరన్ ఒకరి మెడను మరొకరు నొక్కుకుంటూ కనిపిస్తారు. ఈ సన్నివేశం తీసే సమయానికి రఘువరన్‌కు డేట్స్ కుదరలేదు. దీంతో నాగార్జున కనిపించే సీన్‌లో డూప్‌ను పెట్టి, హైదరాబాద్‌లో షూట్ చేయగా, రఘువరన్ కనిపించే సీన్‌ను చెన్నైలో తీశారు.

# అవార్డుల కన్నా ప్రశంసలే మిన్న

### నటుడు పరేశ్ రావెల్ వెల్లడి






నటీనటులకు అవార్డుల కంటే దర్శకనిర్మాతల ప్రశంసలు గొప్పవని నటుడు పరేశ్ రావల్ చెప్పారు. సినీ పురస్కారాల విషయంలో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇవే పద్ధతులు ఉన్నాయన్నారు. నాకు అవార్డుల గురించి అంతగా తెలియదు. కానీ, నేషనల్ అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉంటుంది. ఇతర పురస్కారాలతో పోలిస్తే జాతీయ పురస్కారాల విషయంలో లాబీయింగ్ ప్రయత్నాలు ఎక్కువగా ఉంటాయి. ఆస్కార్ అవార్డుల్లోనూ దీనికి ఆస్కారం ఉంది. చిత్రబృందం నెట్‌వర్క్, కొన్ని పార్టీల ద్వారా ప్రయత్నాలు జరుగుతాయి. చిత్రనిర్మాతలు జ్యూరీ సభ్యులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తారు. 'ఇది ఫలనా దర్శకుడి సినిమా' అని ఒక్కోసారి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంటారు' అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకు అవార్డుల కంటే 'నటన బాగుందని' ప్రశంసలు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. బిరుదులు, ట్రోఫీల కంటే దర్శకనిర్మాతల ప్రశంసలే ఎక్కువ విలువైనవని తెలిపారు. ఇక 'వో ఛోకరీ', 'సర్' సినిమాల్లో ఉత్తమ నటనకు గాను పరేశ్ 1994లో ఉత్తమ సహాయనటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు.